విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

లెనిన్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

విశాలాంధ్ర - ఏలూరు : లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ అన్నారు.ప్రప్రథమ సోషలిస్టు ప్రభుత్వ నిర్మాత, బోల్షివిక్ విప్లవ సారధి,కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ప్రదాత వి. ఐ.లెనిన్ 99వ వర్ధంతి సభ ఆర్. ఆర్.పేట స్ఫూర్తి భవన్‌లో ఏరియా సమితి కార్యదర్శి హేమ శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ వి. ఐ.లెనిన్ మొట్టమొదటి సారిగా 1917వ సంవత్సరంలో బోల్షివిక్ విప్లవాన్ని జయప్రదం చేసి కార్మిక ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా కమ్యూనిజాన్ని అమలుచేసిన మహనీయుడని కొనియాడారు. అనంతరం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ప్రభుత్వాలు ఏర్పడడానికి లెనిన్ స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ లెనిన్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ నాయకులు, సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు రమణరాజు,బాల కృష్ణ, ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు బళ్ల కనకదుర్గా రావు, మావూరి విజయ, బి.కృష్ణ ప్రసాద్, బి. శ్రీదేవి, తెర్లాపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు లెనిన్

విశాలాంధ్ర - భీమవరం : రష్యాలో ప్రజలను పట్టిపీడిస్తున్న జార్ చక్రవర్తుల నిరంకుశ పాలన అంతమొం దించి తొలి శ్రామిక రాజ్యం సోషలిస్టు ప్రభుత్వం నెలకొల్పి ప్రపంచంలో సోషలిస్టు విప్లవా లకు శ్రమజీవుల ప్రభుత్వాల ఏర్పాటుకు బాటలు వేసిన మహనీయుడు లెనిన్ అని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు.రష్యన్ సోషలిస్టు విప్లవ యోధుడు వి.ఐ.లెనిన్ 99 వ వర్ధంతి సందర్భంగా శనివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థ అంతానికి,ధనిక, పేద తారతమ్యాలు లేని సమసమాజ నిర్మాణానికి లెనిన్ నడిపిన సోషలిస్టు విప్లవ పోరాటం, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తి వంతం కావాలని నివాళులర్పించారు. సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ రష్యాలో పెట్టుబడిదారీ సమాజం అంతం చేసి విప్లవం ద్వారా సోషలిస్టు సమాజంను నెలకొల్పిన మహనీయుడు లెనిన్ జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాంప్రసాద్, పార్టీ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాస్, ఆకలి రాము తదితరులు పాల్గొని లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ట్రిపుల్ ఐటీ వీసీగా విజయ్ కుమార్

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ ఎం. విజయకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జేఎన్టీయూలో ట్రిపుల్ ఈ డిపార్ట్మెంట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న విజయ్ కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం వైస్ ఛాన్సలర్ గా నియమించింది. దీంతో విజయ్ కుమార్ నూజివీడు ట్రిబుల్ ఐటీ లోని చాన్సులర్ ప్రొఫెసర్ కెసి రెడ్డి సమక్షంలో బాధ్యత స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీసీ నీ నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ జీవిఆర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ గోపాల్ రాజు శుభాకాంక్షలు అందజేశారు.

24న నూజివీడులో ఎంటర్ ప్రేన్యుర్ షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - ఏలూరు : ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పించేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం , ఏలూరు కార్యాలయం ద్వారా అమలవుతున్న పథకాలపై అవగాహన కల్పించుటకు ఈనెల 24 ఉదయం గం. 11లకు నూజివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా స్థాయి ఇ.డి.పి. (ఎంటర్ ప్రేన్యుర్ షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం) నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖాధికారి పి.ఏసుదాసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమమునకు తప్పనిసరిగా హాజరు కావలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. బ్యాంకర్లు , పరిశ్రమల శాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సీపీఐ మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయ రాజు పేర్కొన్నారు. మండ లంలో గవరవరం గ్రామానికి చెందిన తప్పెట్ల శ్రీనివాస్ కొయ్యలగూడెం మండల ప్రజాశక్తి పత్రిక రిపోర్టర్ గా కొనసాగుతున్నారని, గత సంవత్సరం డిసెంబర్ నెలలో శ్రీనివాస్ కు నల్లజర్ల మండలం చీపురుగూడెం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరగడంతో తలకు బలమైన గాయం అయ్యిందని, ప్రస్తుతం రాజమండ్రి పట్టణంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం సీపీఐ నాయకుల తరపున రూ. 2వేలను ఆర్థిక సహాయాన్ని అతని మిత్రుడు ఆంధ్రప్రభ పత్రిక విలేఖరి సురేష్‌కు శనివారం అందజేసినట్టు ఆంజనేయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎస్.కె బాజీ, లక్క.లక్ష్మణరావు విశాలాంధ్ర విలేఖరి పి.క్రిష్ణ బాబు పాల్గొన్నారు.

పంట పొలం లీజుకు బహిరంగ వేలం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కొయ్యలగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న కె వి ఎస్ సర్వీస్ హెూమ్ కన్నాపురానికి చెందిన 5 ఎకరాల 10 చెట్ల పంట పొలాన్ని 2023 నుండి 2025 వరకు ఇవ్వడానికి ఈ నెల 23వ తేదీన బహిరంగ వేలం వేస్తున్నామని మహిళా శిశు సంక్షేమ అధికారి యు యెన్ స్వర్ణకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు సిడిపిఓ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కొయ్యలగూడెంలో సంప్రదించాలని కోరారు.

ఇళ్ళ నిర్మాణం వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలోని కె.గోకవరం పంచాయతీ తొమ్మండ్రు గూడెంలో హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఎఇ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, ఎంపిడిఓ ఆశీర్వాదం, సర్పంచ్ తొమ్మండ్రు మోహన్‌రావు, ఉపాధి పథకం ఎపిఓ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలో గృహాలు నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. నిర్మాణాలు ప్రారంభించాల్సిన లబ్దిదారులు వీటిని ప్రారంభించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన లేఅవుట్లలో నీటి సదుపాయం, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. లబ్దిదారులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వీటిపై వెంటనే స్పందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణా నికి శ్రద్ధ చూపుతుందని, లబ్దిదారులు దీనిని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.

జగనన్న ఇళ్ల లబ్దిదారుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఉండి : జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని, టిడ్కో గృహాలు లబ్దిదారులకు అందజేయాలని కోరుతూ సీపీఐ చేపట్టిన పోరుబాటలో భాగంగా ఫిబ్రవరి 6 న కలెక్టరేట్ ల వద్ద ధర్నాలు విజయ వంతం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. శనివారం ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలో గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని కోరుతూ జగనన్న కాలనీల లబ్దిదారులచే సంతకాలు సేకరించారు. ఈసందర్భంగా భీమా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఏప్రభుత్వాలు చేయని విధంగా రాష్ట్ర వ్యాపితంగా ఏపీలో ఒకేసారి 32 లక్షల మందికి ఇళ్ళ స్థలాలు కేటాయించారన్నారు. ఇది హర్షించదగ్గ పరిణామమన్నారు. గృహ నిర్మాణానికి అవసర మైన సిమెంట్, ఐరన్, ఇసుక తదితర గృహ నిర్మాణ సామగ్రి ధరలు విపరీతంగా పెరిగి పోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1 లక్ష80వేలు చాలక లబ్దిదారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన గృహ నిర్మాణ వ్యయం కనుగుణంగా రూ.5 లక్షలు కేటాయించి లబ్దిదారులను ఆదుకోవాలని కోరారు. సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో రోడ్లు,విద్యుత్, తాగునీరు లాంటి మౌళిక సదుపాయాల కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సీపీఐ నాయకులు కోన గొల్లయ్య,తమ్మరాని శ్రీను,కర్రి సూరిబాబు,కోన మరియ యేసు,నేర్లగంటి శ్రీను,ఒనుమోలు రాజేష్, వీరవల్లి రాధ, తక్కెళ్ళ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తణుకులో : జగనన్న కాలనీలో నిర్మించే ప్రతీ ఇంటికి రూ.5లక్షలు ఉచితంగా ఇవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం సీపీఐ నాయకులు పైడిపర్రురోడ్డు లోని జగనన్న లేఔట్ లోని గృహ నిర్మాణా లను, మౌలిక వసతులను పరిశీలించి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జగనన్న కాలనీలో లబ్దిదారులకు ఇచ్చే రూ.1లక్ష 80 వేలు ఇంటి పునాదుల నిర్మాణానికి కూడా సరిపోవడంలేదన్నారు. రూ.5లక్షలు లబ్దిదారు

లకు అందజేయాలని కోరారు. జగనన్న కాలనీలలో సరైన రోడ్లు, మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనలో తీవ్ర జాప్యం చేస్తూ లబ్దిదారులను ఇళ్లు నిర్మించుకోకపోతే రద్దు చేస్తామని వాలంటీర్లతో బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఇంటి నిర్మాణ ఖర్చు పెంచని పక్షంలో ఆ స్థలాలు నిరుపయోగంగా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.టిడ్కో ఇళ్ళలో సరైన సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు వెంటనే స్వాధీనం చేయాలని సీపీఐ చేపట్టిన పోరుబాటలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గుబ్బల వెంకటేశ్వరరావు, బొద్దాని మురళీ, బండి సత్యనారాయణ, పుట్టా అమ్మిరాజు, బొద్దాని కృష్ణ కిషోర్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోటలో : ఇల్లు లేని పేదలందరికీ ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి తమ ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని ఘోరంగా విఫలమయ్యారని సీపీఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు హెూదాలో సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించి రాబోయే కాలంలో కాబోయే ముఖ్యమంత్రి తానేనని అధికారులకు రాగానే

ప్రతి పేదవానికి ఐదు సెంట్లు స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ పేదవాళ్లకు సొంత ఇల్లు నిజం చేస్తామని అధికార పగ్గాలు చేపట్టాక గత కొన్ని సంవత్సరాలుగా పేదలు సాగు చేసుకుంటున్న బంజరు భూములను కబ్జా చేసి నివాస స్థలం కాని ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణానికి లక్షా 80,000 మంజూరు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కంకిపాటిబుచ్చిబాబు, బాలి రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడులో : జగనన్న కాలనీల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పోరుబాట లో భాగంగా 5వ రోజు రావిపాడు గ్రామంలో బెండ్ల పాలెం జగనన్న కాలనీలో సిపిఐ బృందం పర్యటించి లబ్ధిదారుల సమస్యలు అడిగి

తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ కాలనీలో 134 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించగా 20 మంది ఇళ్ళ నిర్మాణం పూర్తి చేశారని, 60 మంది పునాదులలోనే వదిలేశారని తెలిపారు. కొంతమంది స్థలాన్ని యథావిధిగా ఉంచార న్నారు. సరైన రహదారులు, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ అంటే మౌలిక సదుపాయాలు లేవన్నారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఉచితంగా కేటాయించాలన్నారు. ఈ బృందంలో బోడ బల్ల లక్ష్మీనారాయణ, బోయడి వెంకటరత్నం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టుపరిశ్రమ అభివృద్ధికి చర్యలు

- సెరీ కల్చర్.. సిరుల పంట

- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లాలో పట్టుపురుగుల పెంపకాన్ని(సెరీ కల్చర్) మరింత విస్తరించడంతోపాటు పెద్ద ఎత్తున మహిళ లను ఈ రంగంలో ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో శనివారం కేంద్ర పట్టుపరిశోధనా, శిక్షణా సంస్థ మైసూర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ పట్టుపరిశ్రమల ఆధ్వర్యంలో బైవోల్టేన్ సెరీ కల్చర్‌తో స్థిర ఆదాయం-ఉత్పాదిత పెంచేందుకు అనుసరించవలసిన సాంకేతిక పరిజ్ఞానంపై నిర్వహించిన వర్క్ షాప్‌ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వర్క్ షాపుకు ఏలూరు, కాకినాడ, ఎన్.టి.ఆర్.అల్లూరి సీతారామరాజు తూర్పు గోదావరి,కృష్ణ జిల్లాలకు చెందిన మల్బరీసాగు రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుపరిశ్రమ సాగుకు ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటునిస్తుందన్నారు. మహిళలు మల్బరీసాగు రంగంవైపుకు రావాలని వారికి కావాల్సిన ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. వ్యవసాయక ప్రాంతమైన ఏలూరు జిల్లాలో 1500 ఎకరాల్లో 570 మంది రైతులు సెరీ కల్చర్ సాగుచేయడం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. అనంతపురం కేంద్ర పట్టుపరిశోధనా, శిక్షణా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త, డా. కే.పి. కిరణ్ కుమార్, మైసూర్ కేంద్ర పట్టుపరిశోధనా శిక్షణా సంస్థ డైరెక్టర్ డాక్టర్ మేరీ జోసఫ్, ఏపీ సెరీ కల్చర్ అడిషనల్ డైరెక్టర్ సి. అరుణ కుమారి, కృష్ణగిరి ఆర్ ఇసి శాస్త్రవేత్త డాక్టర్ కె. ఝాన్సీలక్ష్మి, సిఎస్ఎస్ రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్, గుంటూరు సెరీ కల్చర్ డిప్యూటీ డైరెక్టర్ సాజిదాబేగం, ఏలూరు, కాకినాడ, ఎన్.టి.ఆర్. జిల్లాల సెరీ కల్చర్ అధికారులు డి. వాణి, బి.ఎంవి రాజు, ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం : ఏపి రాష్ట్ర ప్రజల తలమానికం,32 మంది ఆత్మబలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీక రించడాన్ని నిరసిస్తూ విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని కోరుతూ సీపీఐ,ఎఐటియుసి రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా ఈనెల 23,24 తేదీల్లో రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల వద్ద, ఫిబ్రవరి 25 న కలెక్టరేట్ ల వద్ద నిర్వహించనున్న నిరసన దీక్షలు విజయవంతం చేయాలని ఎఐటియుసి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు కోరారు.శనివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నిరసన దీక్షల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీరించడాన్ని వ్యతిరేకిస్తూ ఏడాదిన్నర కాలంగా చేస్తున్న ప్రజా ఉద్యమాలను ఏమాత్రం పట్టించుకోకుండా నిరంకుశంగా వ్యవహరిస్తూ ఏపికు అన్యాయం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీ,జనసేన పార్టీలు మిన్నకుండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు.విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ సీపీఐ, ఎఐటియుసి చేస్తున్న నిరసన దీక్షలు విజయవంతం చేయాలని భీమారావు కోరారు. సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, పార్టీ భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాస్,ఆకలి రాము తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ

విశాలాంధ్ర-వీరవాసరం: విఆర్వోల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విఆర్వోల సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ తెలిపారు. మండల వీఆర్వోల సంఘం నూతన అధ్యక్షుడిగా తాను నియమితులైనట్లు పసుపులేటి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ హాజరులో వెసులుబాటు తదితర అంశాలపై సంఘం తరపున పోరాడతానని తెలిపారు. పలువురు విఆర్వోలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాఖలో కార్మిక మహాగర్జనను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ రక్షణకై జనవరి 27వ తేదీన విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు పిలుపునిచ్చారు. నూజివీడు అమరభవన్లో ఏఐటీయూసీ పట్టణ సమితి జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేల మంది రైతుల త్యాగాలతో, 67 మంది శాసనసభ్యులు, ఏడుగురు పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అనే నినాదంతో విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించుకున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా సొంత గనులు కేటాయించకపోయినా నిర్విఘ్నంగా విశాఖ ఉక్కు నడుస్తున్నా రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఫ్యాక్టరీని ప్రత్యేకించి విశాఖను అభివృద్ధి పథంలో నిలిపిన సంస్థను కేంద్ర బిజెపి సర్కార్ ప్రైవేటీకరిస్తారని తెగేసి చెబుతున్నదని అన్నారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎ. రాజా, చాట్ల పుల్లారావు , ముఠా యూనియన్ ప్రధాన కార్యదర్శి కే కృష్ణ,, ముఠా యూని యన్ ఉపాధ్యక్షులు రామ్మూర్తి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మణ, సివిల్ సప్లై ముఠా యూనియన్ ఏలూరు జిల్లా నాయ కులు రాంబాబు, కోరమండల్ పెయింట్స్ ముఠా యూనియన్ నాయకులు ఇస్సాకు, వెంకటేశ్వరరావు, బలరామయ్య, హెచ్.పీ గ్యాస్ యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందాం

విశాలంధ్ర- నూజివీడు టౌన్ : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి, కేంద్ర రాష్ట్ర ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందాం అని ఈనెల 23, 24 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్ ఆఫీసుల వద్ద నిరసన దీక్షలను విజయవంతం చేయాలని సిపిఐ, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నూజివీడు అమర్ భవన్ లో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు రాయింకుల లక్ష్మణరావు , ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, సిపిఐ నాయకులు ఎం. నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు

భార్య తల నరికి మెడ కోసుకున్న భర్త

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : భార్య తలపై కత్తిపీటతో నరికి ఆపైన భర్త కూడా మెడ కోసుకున్న సంఘటన శనివారం జీలుగుమిల్లిలో చోటుచేసుకుంది. బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉర్ల రామదాసు, భార్య ఊర్ల శ్రీలత గొడవలు పడుతుండేవారన్నారు. భార్యపై కత్తిపీటతో తలపై కొట్టి రామదాసు తను మెడ కోసుకోవడంతో స్థానికులు జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. బాధితురాలిని సిఐ బి. వెంకటేశ్వరరావు పరిశీలించారు.

రంగరాజు మాస్టారుకు సత్కారం

విశాలాంధ్ర - ఉండి : కేంద్ర మాజీ మంత్రి, రెబల్ స్టార్ కృష్ణం రాజు 83జయంతి వేడుకలు భీమవరం లీలాకృష్ణ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా చెరుకువాడకు చెందిన కవి, నటుడు, వ్యాఖ్యత గాదిరాజు రంగరాజు మాస్టర్ ను సత్కరించారు. తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన కృష్ణరాజు అభిమానుల సమక్షంలో జరిగిన సభలో ప్రధాన వక్తగా రంగరాజు ప్రసంగించి సభికుల హర్షధ్వానాలు అందుకున్నారు. కృష్ణంరాజు కుటుంబ నేపథ్య, సినీ విజయాలు, రాజకీయ జీవితం గురించి ప్రసంగంలో ప్రస్తావించారు. కృష్ణం రాజు ఫాన్స్ రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి, హైదరాబాద్ గోవిందు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు వేగేశ్న శ్రీనివాస్ రాజు (ఉండి వాసు)గాదిరాజు వెంకటేశ్వర రాజు, వర్ధమాన సినీ నటుడు చైతన్య వర్మ తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి రూ.8.30 కోట్లు మంజూరు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణ పురం వద్ద ఏలూరు ప్రధాన కాలువపై కొత్త వంతెన నిర్మాణానికి శనివారం ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో సర్వేకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఈ వంతెన నాలుగు మీటర్లు ఉండటంతో రాకపోకలు ఇబ్బందుతోపాటు వంతెన శిథిలావస్థలో ఉంది. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో వంతెన నిర్మాణానికి సుమారు రూ. 8.30 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిసింది. పాత వంతెన వెడల్పు నాలుగు కిలోమీటర్లు ఉంది. వంతెనను పడగొట్టి 12 మీటర్ల వరకు వంతెన వెడల్పు చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కొల్లేరు ముఖ ద్వారమైన నారాయణపురం వంతెన నుంచి రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నూతన వంతెన నిర్మాణానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఈ వంతెన నిర్మాణం చేసేటప్పుడు నారాయణపురం కృష్ణుడు గుడి వద్ద రాకపోకలు నిలుపుదల చేస్తారు. వంతెనకి సమీపంలో వినాయకుడి గుడి వద్ద కాలువలో తూరలు పెట్టి తాత్కాలికంగా రాకపోకలు ఏర్పాటు చేస్తారు. పెద్ద వాహనాలు మాత్రం నారాయణపురం నుంచి కాలువ గట్టు చేబ్రోలు వేయించి రాకపోకలకు ఏర్పాటు చేయడానికి అధికారులు ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర -భీమవరం : జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవించకుండా అవసరమైన పటిష్టమైన రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు . శనివారం జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి జిల్లాకలెక్టరు అధ్యక్షతవహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గత సమావేశంలో నిర్దేశించిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో పై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల మూలంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇందుకు సంబంధించి రవాణా, పోలీస్, జాతీయ రహదారి, ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ తదితర శాఖల అధికారులకు కలెక్టరు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మనం తీసుకొనే చర్యలు ప్రయోజనం కలిగించే విధంగా ఉండాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల మరమ్మత్తులు అభివృద్ధి పనుల దృష్ట్యా ప్రమాదాల నివారణకు అవసరమైన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు అధికంగా సంభవించే ప్రదేశాల (బ్లాక్ స్పాట్స్) ను గుర్తించి, జాతీయ రహదారిని కలిపే రోడ్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. జాతీయ రహదారిపై రాత్రి సమయాలలో నిర్దేశించిన ప్రదేశాలలో కాకుండా రోడ్డుపై భారీ వాహనాలు పార్కింగ్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రహదారి పెట్రోలింగ్ అధికారులు అనుమతి లేని ప్రదేశాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలన్నారు. రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి టి.ఉమామహేశ్వరరావు, అడిషనల్ యస్ పి ఏ వి సుబ్బరాజు,యస్ ఈ బి అడిషనల్ యస్ పి ఏ టి వి రవి కుమార్, ఆర్ అండ్ బి ఈఈ ఎస్.లోకేశ్వరరావు, నేషనల్ హైవే డి ఈ యం. శ్రీనివాస రావు,డి యం హెచ్ వో డాక్టర్ డి. మహేశ్వర రావు , భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్ వి. నరసింహమూర్తి ,డి ఈఓ ఆర్. వెంకట రమణ , పలువురు జాతీయ రహదారుల అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లు , తది తర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి కృషి అభినందనీయం

విశాలాంధ్ర - నరసాపురం : ప్రజా సమస్యల కోసం ప్రజా ఉద్యమాలలో పాటలు పాడి పోరాడే ప్రజానాట్యమండలి కృషి అభినందనీయమని సీపీఐ సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు అన్నారు.2023 ప్రజానాట్యమండలి క్యాలెండర్ శనివారం నెక్కంటి సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో నెక్కంటి క్రాంతి కుమార్, అరేటి మృత్యుంజయరావు , దొంగ పూర్ణ చంద్రరావు, నాగళ్ళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్‌గా అనంతలక్ష్మి ఎంపిక

విశాలాంధ్ర - గణపవరం: రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ పదవీకాలం రెండేళ్లు పొడిగించినట్లు రాష్ట్ర సూరిబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న బీసీలకు పెద్దపీట వేశారని రాష్ట్రంలో ఉన్న కార్పొరేషన్ పదవులు డిసెంబర్ 17 కు ముగియడంతో శు క్రవారం రాత్రి తమను రెండోసారి కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు)ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టి కాంతారావు, త్యాగరాజా, సంకు సత్య కుమార్, వెజ్జు వెంకటేశ్వరరావు, కొట్టు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చేస్తామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ తెలిపారు. కొయ్యలగూడెంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మట్టా సత్యనారాయణ(సత్తిపండు) గృహానికి విచ్చేసిన కవురు శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ వేసవికాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా ఉండటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా, "మెగా"కంపెనీ మంచినీటిని సరఫరా చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో వాటర్ ట్యాంకులు ,పైపు లైన్లు, ఏర్పాటు చేసి త్రాగు నీరు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం అవుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ముఖ్య మంత్రి జగన్ విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం సచివాలయాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ మట్ట వనజాక్షి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, మండల సర్పంచ్ చాంబర్ అధ్యక్షులు ఏలేటి చిన్న తుక్కయ్య,మండల సచివాలయాల కోఆర్డినేటర్ నూకల రాము, పట్టణ అధ్యక్షుడు సంకు కొండలరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో ఎస్‌కెఎస్‌డి కళాశాల విద్యార్థినిలు

విశాలాంధ్ర-తణుకు : ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ తరుపున మణిపూర్ యూనివర్సిటీలో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనుటకు ఎస్. కె. ఎస్. డి కళాశాల విద్యార్థినులు పి. అంజలిదేవి, పి. భూమికలు ఎంపికయ్యారు. శనివారం కళాశాలలో వీరిని కళాశాల వ్యవస్థాపక సెక్రెటరీ %ఓ%కరెస్పాండంట్ చిట్టూరి సత్య ఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకట కృష్ణారావు, పరిపాలనాధికారి డా. సుబ్బారావు, ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ యు. లక్ష్మి సుందరీభాయ్, ఫీజికల్ డైరెక్టర్ ఎం. రత్నకుమారి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎర్ర కాలువ వెలుపలి గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం : మండల కేంద్రమైన టి నరసాపురం పంచాయతీలోని ఎర్రకాలువ వెలుపలి 6 గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రత్యేక పంచాయతీ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల యువ కులు పోలవరం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం బాలరాజును శనివారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేసి, ఆయా గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై ఎంపీపి దారబోయిన లక్ష్మితో పాటు ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టినరసాపురం పంచాయతీలోని కృష్ణాపురం, రుద్రకోటరాజు గూడెం, పుట్రేపు, ప్రకాష్ నగర్, కాపుగూడెం, రాజులగూడెం లను విడదీసి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలన్నారు. అధ్వాన్నంగా ఉన్న పుట్రేపు, బండివారిగూడెం రోడ్డును అబివృద్ధి చేయాలని, కృష్ణాపురం గట్టు పై ఆక్రమణలను తొలగించి నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అర్జా సాగర్, భూక్యా వేణుగోపాల్, దారబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావంగా టిఎన్ఎస్ఎఫ్ పాదయాత్ర

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : ఈనెల 27 నుండి లోకేష్ నిర్వహిస్తున్న యువ గళం పాదయాత్రకు సంఘీభావంగా శనివారం పట్టణంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కాకర్ల కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికీ పూలమాలలు వేసి మసీదు సెంటర్ మీదుగా బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ మాట్లాడుతూ లోకేష్ బాబు యువత, విద్యార్థులు, నిరుద్యోగులు కి భరోసాగా, అండగా వారి కష్టాలు తెలుసుకోవడానికి చేస్తున్న యువగళం పాదయాత్రకు మద్దతుగా యువత, ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారన్నారు. యువగళం పాదయాత్రకు వైసీపీలో వణుకు పుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ, మండల అధ్యక్షులు సాయల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి తూటుకుంట రాము, వార్డ్ కౌన్సిలర్లు నంబూరి రాజు, కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి,మహిళా నాయకురాలు పగడం సౌభాగ్యవతి, రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి రామారావు, కార్యనిర్వాహక కార్యదర్శి పాతూరి అంబేద్కర్, బొబ్బర రాజుపాల్, చెరుకూరి శ్రీధర్, కొండ్రెడ్డి కిషోర్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గాలి చైతన్య, ప్రధాన కార్యదర్శి నాయుడు పవన్, జగత్, జస్వంత్, జిల్లా నాయకులు పారేపల్లి పవన్, అర్జ వెంకటరత్నం,వేగి సిద్ధూ, తెలుగు యువత నాయకులు కోనేటి చంటి, చిట్టాపూరి దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టే యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ కొయ్యలగూడెంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న వినాయకుని ఆలయం వద్ద పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్ బోరగం శ్రీనివాసరావు చేతుల మీదుగా యువ గళం గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నిమ్మగడ్డ రవీంద్రనాథ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాదేవి, కన్నాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు గంటలయ్య, ఎంపీటీసీ సభ్యులు షేక్ బాజీ, కొయ్యలగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి పూలపల్లి వెంకటరావు, మండల మహిళా నాయకులు ఆకుల అరుణ, పెండ్యాల రమాదేవి, ముదునూరి ప్రసాద్ రాజు,ఒగిరాల రవి, మండల అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రజకులు చెరువులు కాపాడుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లలో రజకులు రజక వృత్తి దారులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని కొన్ని గ్రామపంచాయతీలు జిల్లా పంచాయతీ ఆదేశాల ప్రకారం సంఘాలు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రజక సంఘం అధ్యక్షులు చిల్లకలపల్లి కట్లయ్య అన్నారు. శనివారం గణపవరం మండలం మొయ్యేరు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధవరపు పుల్లయ్య, నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా పులిదిండి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా అంజూరి సూరయ్య కార్యదర్శిగా దందేటి దండు కోశ్యాదికారిగా మీసాల నగవెంకట సత్యనారాయణ, సభ్యులుగా మీసాల ముసలయ్య, నందమూరి సత్యనారాయణ, పులిదిండి సత్యనారాయణను ఎన్నుకున్నారు.

సుభాషిణి మృతికి సంతాపం

విశాలాంధ్ర- వీరవాసరం: సుభాషిణి మృతి తీరని లోటని భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు అన్నారు. మండల జనసేన పార్టీ నాయకులు కే.వి.ఎల్ భార్య సుభాషిణి అనారోగ్యంతో గత గురువారం రాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా కెవిఎల్ ని శనివారం ఆయన పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుతూ కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అంజిబాబు వెంట మత్యపురి గ్రామ టీడిపి అధ్యక్షుడు చింతా కనకయ్య, గ్రామ మాజీ సర్పంచ్ పిప్పళ్ల నాని, ఇతర నాయకులు ఉన్నారు.

ప్రతి కార్యకర్త ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: ప్రతి కార్యకర్త ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాల మేరకు బంధంచర్ల గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జయ్యావరపు శ్రీరామమూర్తి, బిసి సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండపల్లి రవి ,మాజీ సొసైటీ అధ్యక్షులు బొంతు సత్యనారాయణ, అచంట సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అచంట అనిల్ కుమార్, గ్రామపార్టీ అధ్యక్షులు కాసనేని మాధవరావు ,ఘంటా సతీష్ ,ఒబిళ్ళనేని శ్రీను ,కొండ ,మారుమూడి పుణ్యేశ్వరరావు ,గుండె రామారావు, ఘంటా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మ ఆలయంలో చండీహోమం

విశాలాంధ్ర - ఆకివీడు : ఆకివీడు గ్రామ దేవత శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయంలో శనివారం చండీ హెూమం నిర్వహించారు. ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహెూత్సవాలు జరగనున్నాయి. దీనిలో భాగంగా చండీ హెూమం నిర్వహించారు. వార్షిక కళ్యాణ మహెూత్సవాలు ఎటువంటి ఆటంకం లేకుండా జరగాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఆలయ అర్చకులు,మొవ్వా పట్టాభిరామయ్య, మొవ్వా ప్రభాకర్, మొవ్వా చందు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి విశిష్ట పూజలు నిర్వహించారు.

ఉగాది నాటికి 5 లక్షల గృహ ప్రవేశాలు ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : వచ్చే ఉగాది నాటికి 5 లక్షల జగనన్న ఇళ్ళలోకి గృహ ప్రవేశం చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని దానికి అనుగుణంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్దిదారులను ప్రోత్సహిస్తూ నిర్మాణాలు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ రావత్ అన్నారు. శనివారం మండలంలోని పెదతాడేపల్లి, మెట్ట ఉప్పరగూడెం, పెంటపాడు మండలంలోని ప్రత్తిపాడులోని జగనన్న కాలనీలను పరిశీలించి మౌళిక వసతులు ఆర్థికపరమైన ఇబ్బందులు తదితర అంశాలపై లబ్దిదారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు ఇంటి నిర్మాణం పూర్తవుతున్న తమకు రావలసిన బిల్లులు సక్రమంగా రావడంలేదని, సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉ న్నాయంటూ, మౌళిక వసతులు సక్రమంగా లేకపోవడం వల్ల నిర్మాణాలు చేసుకోలేకపోతున్నామని తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ రావత్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలు చేసుకునే విధంగా లబ్దిదారులను అన్ని విధాల అధికారులు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారంపై పూర్తి స్థాయిలో వాలంటీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సహకారంతో వివరించాలన్నారు. నిర్మాణ పనులను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. వచ్చే ఉగాది నాటికి నిర్మాణాలు చేసు కుంటున్న లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేసే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్షేత్ర స్థాయి గృహ నిర్మాణాలు చేసుకునే వారికి మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సాంకేతికపరమైన సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రామరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణ, డి.ఇ. కె.వి.వి. ప్రసాద్, ఎంపిడిఓ వెంకటేష్, పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం, సెక్రటరీ రవిచంద్ర, ఎ.ఇ.లు, ఇంజినీరింగ్ అసి స్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. టిబిఆర్ (తెల్లం బాల రాజు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 5రోజుల పాటు నిర్వహించనున్న క్రీడా పోటీలను క్రీడా జ్యోతిని వెలిగించి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలోని ప్రతిభను వెలికితీసేందుకు మండల, గ్రామీణ స్థాయిలలో కూడా క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ క్రీడాపోటీలలో అత్యుతమ ప్రతిభ కనపరిచిన వారికి శిక్షణ అందించి వారిని అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రతీ సంవత్సరం తన ఫౌండేషన్ ద్వారా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. గిరిజన ప్రాంతాలలోని యువతలో దాగిఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం రూ.42 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. రూ.21. 80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోలవరం కరా టం సీతాదేవి, ఎంపీపీ కారం శాంతి రమణ, జెడ్పీటీసీ మొడియం రామ తులసి, సర్పంచి టి. వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాలు నూరు శాతం పూర్తి చేయాలి

విశాలాంధ్ర -భీమవరం : భూహక్కు పత్రాలు నూటికి నూరు శాతం ఈ కేవైసీ పూర్తి చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు జేవీ మురళి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ళ పట్టాలు తీసుకొని ఇల్లు కట్టుటకు నిరాకరిస్తున్న పట్టాదారుల వివరాలు లేఔట్ వారీగా సేకరించాలని, అందుకు గల కారణాలను ఆర్డీవో, సబ్ కలెక్టరు హౌసింగ్ ఈఈ ల ఆధ్వర్యంలో టీమ్లు ఏర్పాటు చేసి ఒక వారంలో నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఎంపీ ఎఫ్‌సి, ఏ ఏమ్ సి యుల నిర్మాణాల కొరకు సేకరించిన భూములను వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆయన ఆదేశించారు. అర్హులైన నవరత్నాల లబ్దిదారులకు భూసేకరణ చేసి వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సూచించారు. స్మశాన వాటికలకు భూములను గుర్తించాలని జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ, ఆర్డీవో దాసి రాజు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గౌడ సంఘ కార్యదర్శిగా శనగన శ్రీనివాస్ గౌడ్

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : రాష్ట్ర గౌడ్ సంఘ కార్యదర్శిగా నందమూరు గ్రామానికి చెందిన శనగనశ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. శనివారం రాష్ట్ర గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏలూరులో కార్యవర్గ సమావేశం జరిగింది. గతంలో శ్రీనివాస్ గౌడ్ తాడేపల్లిగూడెం మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్‌గా పనిచేశారు. టిడిపి మండల నాయకులుగా పనిచేశారు. గౌడ సంఘం తరఫున తాడేపల్లిగూడెం మండలం, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పలు పదవులు నిర్వహించారు.ఈ సందర్భంగా శనగన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాకు అప్పగించిన ఈ పదవీ బాధ్యతలను అత్యంత బాధ్యతయుతంగా నిర్వర్తిస్తానని తెలిపారు.గౌడ సంఘం తరఫున గౌడ కుటుంబాల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కు పలువురు మిత్రులు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో రాజకీయపరంగా గాని గౌడ సంఘ పరంగా గాని మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మట్టా రామకృష్ణ, చిటకన శ్రీనివాసరావు, అత్తిలి బాబి, వాకా నాని, తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు అందరికీ చేరాలి

విశాలాంధ్ర- ముసునూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నవరత్నాలు గ్రామస్థాయిలో అందరికి అందేలా చర్యలు చేపట్టాలని ముసునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రాణీ అన్నారు. శనివారం మండ లంలోని ముసునూరు, చక్కపల్లి, గుళ్లపూడి, బలివే, గోపవరం, చింతలవల్లి ,లోపూడి గ్రామాల్లో ఆయా గ్రామాల సచివాలయం సిబ్బందితో పాటు వాలంటీర్లతో కలిసి ప్రభుత్వం అందించే పథకాలు అందరికి అందాలని వివరించారు.

జనసేన సాయం

విశాలాంధ్ర - ఉండి : ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంతో తాటాకిల్లు దగ్ధమై నిరాశ్రయులుగా మారిన కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున జనసేన ఉండి నియోజకవర్గ కన్వీనర్ జుత్తిగా నాగరాజు ఆధ్వర్యంలో జన సైనికుల సహాయంతో బాధిత కుటుంబాలకు శనివారం 37,500 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన బాధితులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉండి మండల అధ్యక్షులు యాడ వల్లి వెంకటేశ్వరరావు, ఉప్పులూరు జనసేన గ్రామ సర్పంచ్ యర్ర దుర్గారావు, బద్ది వెంకట సత్యనారాయణ, సత్యనారాయణమూర్తి, పోలిశెట్టి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 108 ఉద్యోగుల రిలే దీక్షలు

విశాలాంధ్ర - కాకినాడ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ 108 కాంట్రాక్టు ఎంప్లాయిస్ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం కాకినాడ కలెక్టరేట్ సమీపంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. యూనియన్ నాయకులు పెంకే రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ 108 సేవలకు ప్రపంచ వ్యాప్తంగానే గుర్తింపు ఉందన్నారు. శాశ్వత స్వభావం కలిగిన పనుల్లో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ నియామ కాలు తగవన్నారు. ప్రజల ప్రాణాల రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న 108 ఉద్యోగులకు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా 108 సేవలు గురించి గొప్పగా చెప్పుకుంటున్నారని తెలిపారు. ఉద్యోగులకు 3 రకాలుగా జీతాలు చెల్లించడం తగదని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. ఎల్ఎన్‌వి సత్యనారాయణ, డిఎన్ ప్రసాద్, వి. ప్రసాద్ బాబు, ఎస్. స్వాతి, ఎం. సుధారాణి దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో 108 ఉద్యోగుల నాయకులు పెంకే రమణ, వివివి సత్యనారాయణ, ఎస్. నాగేశ్వరరావు, ఎస్. వినోద్ కుమార్, ఎం. సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు. కెఎంసి క్లాప్ డ్రైవర్స్ యూనియన్ కోశాధికారి టి. గంగాధర్ సంఘీభావం తెలిపారు.

ముగిసిన కానిస్టేబుల్ పరీక్షకు శిక్షణ

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 35 రోజుల ఎస్.ఐ మరియు కానిస్టేబుల్ పరీక్ష కొరకు ఉచిత శిక్షణ కార్యక్రమం శనివారంతో పూర్తయ్యిందని అధ్యక్షులు జోడాల తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థుల అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రతీ ఒక్కరు ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులు అవ్వాలని జోడాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరిబండి సుబ్బారావు మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మురళి విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. శిక్షకుడు శ్రీధర్ మాట్లాడుతూ ఇంత కష్టంతో కూడుకున్న శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయుటలో జోడాల వెంకటేశ్వర రావు అభినందనీయులన్నారు. రీజినల్ చైర్మన్ వాసుబోయిన చంద్రయ్య, ట్రెజరర్ చెరుకు ఆంజనేయులు, పూర్వ అధ్యక్షులు అప్పన చంద్ర ధర గుప్త మాట్లాడుతూ విద్యార్థులందరు విజయం సాధిస్తేనే సంస్థ కష్టానికి ప్రతి ఫలం దొరుకుతుంది అని అన్నారు. విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.

కష్టించి పనిచేసే నాయకులకు గుర్తింపు

విశాలాంధ్ర - గోపాలపురం : కష్టించి పనిచేసే నాయకులకు వైకాపా ప్రభుత్వంలో గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర అతి రాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 19 ఉప కులాలలో 1, లక్ష 75 వేల మంది అతిరాసులు వారి ఉప కులాలు ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో గుర్తింపు లేని అతి రాశులను గూర్చి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జరిపిన పాదయాత్రలో అతి రాశులను గూర్చి విన్నవించగా అధికారంలోకి వచ్చిన వెంటనే అతి రాశులను గుర్తించిన బీసీలలో చేర్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు.అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తమ కులాల అభివృద్ధి కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా నియమించారని గుర్తు చేశారు. రెండు ఏళ్ల పదవీకాలం ముగిసిన అనంతరం మరలా తన సేవలను గుర్తించి మరొక రెండు సంవత్సరాల పాటు తన పదవీ కాలాన్ని పొడిగించడం హర్షనీయ మన్నారు. తన పదవి కొనసాగింపుకు కృషిచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, బీసీ మంత్రి వేణుగోపాల్, తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి మిధున్ రెడ్డికి,ఎంపీ. భరత్ రామ్ కు ఎమ్మెల్యే తలారి వెంకటరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధితో స్వర్ణ యుగం

విశాలాంధ్ర - నిడమర్రు : రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధితో స్వర్ణయుగంగా జగనన్న పాలన కొనసాగు తోందని, ఇచ్చిన హామీలు నెర వేర్చడంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు .శనివారం నిడమర్రు మండలం,బువ్వనపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి పథకాల అమలును వివరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమవుతూ పథకాలను వివరిస్తూ ముందుకు వెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోడే కాశీ, ఎంపీపీ దనుకొండ ఆదిలక్ష్మి, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, మండల పార్టీ కన్వీనర్ సంకు సత్యకుమార్, ఎంపీడీవో పివివి ప్రకాష్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూరుశాతం పన్ను వసూళ్లే లక్ష్యం

విశాలాంధ్ర, విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా నందిగామ, విజయవాడ, తిరువూరు డివిజన్ల పరిధిలోని వత్సవాయి, మైలవరం, కంచికచర్ల, వీరులపాడు, రెడ్డిగూడెం మండలాల పంచాయతీలలో పన్ను వసూళ్ల వేగవంతం చేసినట్టు డివిజనల్ పంచాయతీ అధికారి కళ్లేపల్లి పూర్ణచంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో డివిజన్ పరిధిలో పన్ను వసూళ్ల డిమాండ్ మొత్తం రూ.38 కోట్ల 14 లక్షల 78 వేలు కాగా, శుక్రవారం వరకు పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తం 15 కోట్ల, 70 లక్షల 86 వేలు అని చెప్పారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - భీమవరం : ఫిబ్రవరి 11 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యానల్ లాయర్ బి. సునీల్ కుమార్ అధ్యక్షతన భీమవరం మండలం వెంప గ్రామ సచివాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ న్యాయ సేవాధికార చట్టం ప్రకారం తక్కువ సమయంలో సమ న్యాయం పొందే అవకాశం ఒక్క లోక్ అదాలత్ ద్వారానే సాధ్యం అన్నారు. వచ్చేనెల 11 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను భీమవరంలోని ఆయా కోర్టులలో పెండింగ్ లో ఉన్న రాజీపడతగిన క్రిమినల్ కేసులలో ఉన్న , సివిల్ కేసులలో ఉన్న కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయవాదులు ఎస్.రమేశ్,ఎస్. సుధీర్, పి ఎల్ వి కమల్ రాజు, సర్పంచ్ రాజేశ్వరి, సెక్రెటరీ మోహన కృష్ణ,విఆర్ఓ ముత్యాలరావు, ఎంపీటీసీ కుమార్ వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

నత్తే నయం

హైవే విస్తరణ పనులతో తప్పని పాట్లు
తాగునీటి సమస్యతో పాటు మురుగునీటి కష్టాలు

విశాలాంధ్ర-మండవల్లి: జాతీయరహదారి 165 విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నాయని అభివృద్ధి పనుల పేరుతో తాగునీటికి సైతం పాట్లు పడాల్సి వడాల్సివస్తుందని మండ వల్లి వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండవల్లి గ్రామంలో విస్తరణ పనులు చేపట్టి రెండు నెలలు గడుస్తున్నా డ్రైన్‌ల నిర్మాణాలు పూర్తికాలేదని మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తుందని డ్రైన్‌ల నిర్మాణ సమయంలో తవ్వకాలతో తాగునీటిపైపులైన్లు ధ్వంసం అవుతుండటంతో రోజుల తరబడి తాగునీరు రావటం లేదని మండవల్లి ప్రజలు ఆరోపిస్తున్నారు. విస్తరణ పనుల సమయంలో స్దానిక పంచాయితీ అధికారుల సూచనలు పాటించకుండానే కొత్తగా పైపులైన్లు వేస్తున్నారని పగిలిన తాగునీటి పైపులైన్లకు మరామ్మతులు చేపట్టం లేదని మండవల్లి వాసులు వాపోతున్నారు. పిహెచ్‌సి సమీపంలోని నివాససముదాయాలకు గత కొద్ది రోజులుగా తాగునీరు సరఫరా లేదని వెంటనే పైపులైన్లకు మరామ్మత్తులు చేపట్టాలని విస్తరణ పనులతో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని ఐక్యవేదిక నాయకులు శనివారం స్పందనలో మండవల్లి ఈవో టి.శ్రీనివాసరావుకు అర్జీ అందించారు.

ఎమ్మెల్యే రాజాకు బూత్ కమిటీ అధ్యక్షుడి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - సీతానగరం: రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా గారికి కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు గద్దే వెంకటకృష్ణ చౌదరి. దీనిలో భాగంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు పుష్ప గుచ్ఛం ఇచ్చి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా గద్దే వెంకటకృష్ణ చౌదరి (నల్లి) మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో తనకు అప్పగించిన పదవిని సమర్ధవంతంగా నిర్వహిస్తానని రాబోయే రోజుల్లో రాజానగరం నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం బలోపేతానికి మరింత కృషి చేస్తానని అన్నారు. అలగే 2024 ఎన్నికలో జక్కంపూడి రాజాను అత్యధిక మెజార్టీతో విజయం సాధించే వరకు అహర్నిశలు పార్టీ కోసం కష్ట పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోత్స్న, కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, వీరబాబు, నగేష్ మొదలగు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈ నెల 25వ తేదీన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని, ఓటు ప్రాముఖ్యతపై అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం తెలిపారు. జనవరి 25న కేంద్ర ఎన్నికల సంఘంను స్థాపించిన రోజును గుర్తుచేసు కుంటూ 2011లో తొలిసారిగా జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకున్నామన్నారు. ఓటుకు మించింది లేదు, నేను కచ్చితంగా ఓటు వేస్తాను" థీమ్ తో ఈ సంవత్సరం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకొనేలా భారత ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. ఓటు ప్రాముఖ్యతను తెలుసుకొనేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజాస్వామ్యం, ఎన్నికలపై యువతీ యువకుల్లో బాధ్యతను గుర్తుచేయడం, 18 ఏళ్లు దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా జనవరి 25న జరుపుకుంటున్నదే జాతీయ ఓటర్ల దినోత్సవం అని పేర్కొన్నారు. ప్రజల్లో, విద్యార్థుల్లో ఓటు హక్కు పై అవగాహన కల్పించడానికి ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయించ డంతో పాటు వారికి ఎలెక్టోరల్ ఫోటో ఐడెం టిటీ కార్డులను అందజేయాలని ఎన్నికల నమోదు అధికారులకు సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి ఓటు ప్రాముఖ్యతపై విద్యాసంస్థలు అవగాహన కల్పించాలన్నారు. వృద్ధ ఓటర్లను గుర్తించి సన్మానించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో వారి పాత్రను యువతకు తెలియజేసేలా అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటర్ల దినోత్సవం రోజున ప్రతిజ్ఞ చేయడం, సాధార ప్రజలు, విద్యార్థులు ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ట్యాక్స్ తగ్గించకపోతే వేరే రాష్ట్రానికి వెళ్తాం

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం లారీ ఓనర్స్‌పై విపరతంగా ట్యాక్స్‌లు పెంచడం వల్ల లారీలను నడపలేని పరిస్థితిలో ఉన్నమాని వెంటనే పెంచిన ట్యాక్స్‌లను తగ్గిసారా లేక వేరే రాష్ట్రనికి తరలిపోమటారో తెలపాలని పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు గుత్తా శివరామకృష్ణ(చంటి), ఆర్.బి.ఆర్ ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. శనివారం పెంచిన ట్యాక్స్‌లు, డీజిల్ ధరలను తగ్గించాలని కోరుతు పట్టణంలో ది లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా లారీల పరిస్థితి పూర్తిగా దెబ్బతిందన్నారు. మన రాష్ట్రంలో రోడ్లు పూర్తిగా ధ్వంసమైనా పట్టించుకునే నాధుడే లేడన్నారు. ప్రభుత్వం గతంలో రూ.200 ఉండే గ్రీన్ ట్యాక్స్‌ను నేడు రూ.1350లు చేయలని చూడడం దారుణమన్నారు. ఇతర రాష్ట్రలో తక్కువ ధరకు వస్తున్న అయిలు రేట్లు మన రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోయన్నారు. క్వాటర్, 2క్వాటర్ ట్యాక్స్‌లను ఇష్టాను సారంగా పెంచడం వల్ల లారీలు నడపలేని పరిస్థితి వచ్చిందన్నారు. తొలుతలారీ ఓనర్లు, డ్రైవర్లు, సిబ్బంది లారీ స్టాండు నుండి నెహ్రూచౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రవాణశాఖ కార్యలయం వద్దకు నిరసనగా వెళ్ళి ఆర్‌టిఓకు విన్నత పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అడుసుమిల్లి శ్రీనివాసరావు, గొళ్ళ శివా, మెరుగుమాల రామకృష్ణ, కల్యాణ్, ఇర్ఫాన్, ఓనర్లు, డైవర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.